# ధర్మనాదము.

ప్రతి శనివారము ప్రకటింపబడును.

ధర్మంచర । ధర్మాత్ పరం నాస్తి । ధర్మః సర్వేషాం భూతానాంమధు.

సంపుటము ౪. సంచిక ౩.

బ్రాహ్మసాధనాశ్రమము.

కాకినాడ:—జనవరి, ౨౮, ౧౯౨౨.

సం॥ చందా రు ౩. విడిసంచిక అ ౧.

## ఓమ్.

"రేయింబగళ్ళు నా మనస్సు తీవ్రబాధను పొందుచున్నది. నేను సహింప జాలకున్నాను.

నాథుని కలిసికొన నా హృదయము మిక్కిలి వేగిరపడు చున్నది. పుట్టినిల్లు నాకు సంతోషమును గలిగించుట లేదు.

గగన ద్వారములు తెఱవ బడినవి. ఆలయము దృష్టి గోచర మగుచున్నది.

నేను నా ప్రియుని చెంతకేగి అతని పాదసరోజములపై నా మనశ్శరీరముల కానుకగా నర్పింతును."

---

## ఇరుకైన ద్వారము.

స్వర్గద్వారము మిక్కిలి ఇరుకయినది. ఎంతయో ప్రయాస పడినగాని పాపాత్ముడు తద్వారము గుండ పోజాలడు. అతడు చిక్కిశల్యమైనపుడే ఆ ద్వారము లోగుండ ప్రాకి పోగల్గును. గుంపులు గుంపులుగా జనులు మూగెడు విశాలమైన ద్వారము స్వర్గమునకు గొంపోవునది గాదు. అట్టి మార్గమును నీ వెన్నడును విశ్వసింపకుము. కాలము నీకు హాయిగా గడచు చున్నచో, జనులు నిన్ను చూచి సంతుష్టులై యున్నచో నీవు కొంచెము ఆగి ఆత్మపరీక్ష చేసికొమ్ము. సరభ్యంతరముగ వేనకు వేలు జనులు పోవునట్టి మార్గము నీవు త్రొక్కవలసిన మార్గము గాదు. నీవు నడప వలసిన త్రోవను చాలకొద్దిమంది మాత్రమే నడచెదరు. ఎంతయో శ్రమ పడినగాని ఒక్కొక్క మెట్టును నీవు ఎక్కజాలవు. స్వర్గమున నిన్ను ప్రవేశ పెట్టునట్టి ఆ కడపటి మెట్టును ఎక్కుటకు నీవు తీవ్ర ప్రయత్నమును చేయవలసి యుండును.

(అనువాదము.)

---

## యోధుడు.

—o:++o++:o—

ధైర్యశాలి యెన్నడును యుద్ధమును త్యజింపడు. రణ రంగమునుండి పారిపోవువాడు యథార్థమైన యోధుడు గాడు. ఈ శరీరమను యుద్ధ క్షేత్రమందు కామక్రోధ లోభ మదములపై దాడి సాగుచున్నది.

తృప్తి, నీతి, సత్యముల రాజ్యమునందు ఈ యుద్ధము చెలరేగుచున్నది. ఈ రణభూమిలో ఘనముగా మ్రోగుచున్న ఖడ్గము భగవన్నామ ఖడ్గము.

ధైర్యవంతుడగు శూరుడొక్కడు రంగమున ప్రవేశించనేని భీరువు లెందరో కాలికి బుద్ధి చెప్పెదురు.

సత్యాన్వేషి యొక్క పోరాటము మిక్కిలి కష్ట మయినది. శ్రమతో గూడుకొన్నది. యుద్ధభటుని దీక్షకంటెను, సహగమనమును చేయబోయెడు పతివ్రతయొక్క దీక్షకంటెను సత్యాన్వేషి యొక్క దీక్ష కిష్ట బహుళమైనది.

ఏలయన యోధుడు కొన్ని గంటలు మాత్రమే పోరుచున్నాడు. వితంతువుయొక్క కష్టము మరణముతో తీరిపోవుచున్నది. కాని సత్యాన్వేషి యొక్క పోరాటము అహర్నిశలు జరుగుచున్నది. బ్రతికి యున్నంత వరకు ఆ యుద్ధము ఆగిపోవునది కాదు"

(కబిరు.) పా. స.

---

# ఆధ్యాత్మోపాసన. II

[ పాలపర్తి నరసింహముగారు. ]

——:o:o:——

ఆధ్యాత్మోపాసన మన దేశములో లేక పోయెనా రామమోహనుని నామము నేల యీ సందర్భములో నింతగా ప్రశంసింప వలెనని కొందరికి సందేహము కలుగవచ్చును. యథార్థముగా ఆత్మయోపాసన మన దేశీయులకు నూతనమైనది గాదు. పూజ్యులగు మన పూర్వులలో మానసికముగ ఈశ్వరుని గూర్చి చింతించి, ధ్యానించి, స్తుతించి, ప్రార్థించి తరించిన వారు లేకపోలేదు. సాధకు లనేకులు ఈ మార్గము ననసరించిరని నిస్సంశయముగా నుడువ వచ్చును. ఆత్మక్రీడా పరాయణులయిన మన ప్రాచీన ఋషిసత్తముల యొక్క అనుభవమును ఉపనిషత్తుల యందలి శ్లోకరత్నములు వేనోళ్ల జాటుచున్నవి. కాని యుత్తమోత్తమమైన యిట్టి ఉపాసనా విధానము సమస్త జనులకును యోగ్యమైనది గాదనియు సర్వసంగ పరిత్యాగులగు నే సన్యాసులకో లేక తత్తుల్యులగు నే మహా విరాగులకో సాధ్యమగునది యనియు జనులలో నేడను గట్టి యభిప్రాయ మేర్పడి యున్నది. తత్కారణముచె అక్కడక్కడ కొందరు బుద్ధిమంతులు అధ్యాత్మోపాసన కావించుచున్నను జన బాహుళ్యము భగవన్నామమునకే యవమానకరమగు బలులను పూజలను సలుపుచు కాలము గడపుచున్నది. సిద్ధి పొందుటలో నొక్కొక్కరి శ్రద్ధాభక్తుల బట్టి తారతమ్యము లున్నను మానసిక పూజయే సర్వ మానవులకును అవలంబ నీయమని రామమోహనుడు దృఢముగా నమ్మియుండెను. నమ్ముటయే గాక అట్టి సాధన మార్గమున తన దేశస్థులను ప్రవేశ పెట్టుటకే అతడు అద్వితీయమైన ఉపాసనా మందిరమును అతడు నిర్మించెను.

బ్రహ్మోపలబ్ధి మనుజుని లక్ష్యము. బ్రహ్మజ్ఞానమును పొందనగాని, బ్రహ్మమును ప్రేమించి సేవింపగల్గినగాని ఆత్మకు సంతుష్టిలేదు; ఆనందము లేదు. ఉపాస్య దేవత పరమాత్మయై ఉపాసించునది జీవాత్మయైనపుడు ఉపాసనా విధానము ఆధ్యాత్మికముగా నుండవలెనని స్పష్టముగా తేలుచున్నది. కాని నేటివరకును మానవులు తద్భిన్నమైన మార్గము ననసరించి బ్రహ్మప్రాప్తిని గాంచవలెనని ప్రయత్నించి యున్నారు కేవలము ఆంతరంగికముగా నుండవలసిన వ్యాపారమును బాహ్యానుష్ఠానముగా మార్చి వైచిరి. నిరాకారుడగు పరమేశ్వరునికి ఆకారమును ఆరోపించిరి. దేశకాల భేదములు లేక సర్వత్ర నిండియుండు వానిని దేశబద్ధునిగను కాలబద్ధునిగను జేసిరి. అవతారముల కల్పించి చిత్తమునకు వచ్చినట్లెల్ల చిత్రవిచిత్ర విగ్రహముల నిర్మించిరి. ఆ విగ్రహముల నిమిత్తమై పెద్దపెద్ద ఆలయములు గట్టించిరి. కోపతాపములను ఆ దేవతా మూర్తులకు ఆరోపించిరి. మశూచికాది సర్వవ్యాధులును ఆ యమ్మవార్ల కోప ఫలితములే యనిరి. ఆ దేవతల సంతుష్టి పరచినగాని మనకు బ్రతుకు తెరువు లేదని ఘోషించిరి. మేకల బలి యిచ్చిరి. దున్నల వధించిరి. కోళ్ళను కోసిరి. పప్పు పానకములు ఆరగింపు చేసిరి. జాగరణములు గావించిరి. సంతానము లేకపోయిన ప్రదక్షిణములు చేసిరి. వస్తువులు పోయిన ముడుపులు గట్టి భగవత్సహాయ్యమును వేడిరి. ప్రాణాపాయము తటస్థించిన కేశముల మొక్కుకొనిరి. నిలువుదోపుల నిచ్చెదమని బాసచేసిరి. కోర్కులు తీరిన భగవంతుడు ప్రసన్నుడయ్యెనని సంతోషించిరి. తీరకపోయిన మా ప్రారబ్ధమని యూరుకొనిరి. పలువిధము లయిన యిట్టి మహిమల నారోపించుటయే గాక ఈ దేవతా విగ్రహములకు మనుష్య సామాన్యములగు వేడుకలను గూడ జరిపించిరి. పెండ్లిండ్లు చేయించియు, ఊరేగింపుల జేసియు, మృగయా వినోదముల కల్పించియు, ఇట్టి కార్యముల నిమిత్తమై వేనవేల రూప్యముల వ్యయపరచియు మనుజులు భగవత్ప్రీతిని బడసితిమి గదా యని సంతసించిరి. ఇంతకంటె చిత్రముగా భగవంతునికి జ్వరము తలనొప్పి మొదలగు వ్యాధులను గూడ నారోపించి, తచ్చికిత్సల నిమిత్తము సొమ్మి నిచ్చి జనులు సంతుష్టి జెందిరి. ఇవ్విధమున భగవదుపాసన కేవలము మనస్సునకు దూరమైన వట్టి పయి వ్యాపార మయ్యెను. హిందూజనుల స్థితి యిట్లుండ మానసికోపాసకుల మని చెప్పుకొను క్రైస్తవులు గూడ ఉపాసనను నొక విధముగా బాహ్యకార్యమును గానే జేసిరి. వీరు తమ భారము నంతయు యేసుక్రీస్తునకే వదలి పెట్టిరి. ఇతనిని నెట్లు సంతుష్టి పరచుదుమా అనియే వారి ఆలోచన. ఏదో విధముగా క్రీస్తుతో మంచిమాట చేసికొని అతని ద్వారా తాము తరింప వలయునని వాంఛించు చుం

దురు. ఆత్మదృష్టి వీరికి గూడ మరుగయి పోయినది. భగవంతుడు గూడ దూరమై పోయెను. అనాలోచిత మైన విశ్వాసమే శరణ్య మయ్యెను.

సర్వోత్కృష్టమై సర్వజన సమ్మతమైన అధ్యాత్మోపాసన సలుపుటకై తా నిర్మించిన మందిరమునందు రాజర్షి రామమోహన రాయులు తన కతిపయ మిత్రులతో గూడి మొదటి పర్యాయము పరబ్రహ్మమునకు కరములు మోడ్చిన దినము శుభదినము. ఇప్పటికి ౧౦౦ సంవత్సరముల క్రిందట ఆ నాడు దూరదర్శియగు అమ్మహానీయుడు నాటిన బీజము నేడు మహా వృక్షమై శాఖోప శాఖలతో వర్ధిల్లుచు అసంఖ్యలగు జనులకు పుష్ప ఫలంబుల బంచిపెట్టు చున్నది.

---

## స్తోత్రము.

—౦ ౦ ౦—

ద్విపద.

ఏకనాథుండవై యొసగు చున్నట్టి
లోక పావనమూర్తి లోకైక రక్ష!
పవిత్రమైన నీకీర్తి బ్రియమొప్ప బాడ
నితర మేదియు మదిన్నిల్వగా నీక
నిన్నె మా మనముల నిజముగా నిల్పి
యున్నదమ్ముల మాకిట్టి నతి స్నేహగతిని
కరముల దరిజేర్చికం ఠ్హరమూని
చేరితి మయ్యయో స్వామి నీ దరిని
మా కోరు కోరిక ల్మంచివి యైన
మా కోరిక ల్దీర్చి మమ్ముం బ్రోవవయ్య
సుజ్ఞాన నిధులైన సిద్ధుల కైన
ప్రజ్ఞలంౘ దనరెడి పండితుల కైన
నీ మహా మహిమంబు నిండుగాం బొగడ
నీ మాన్య చరితంబు నిజముగా నెఱుంగ
దుస్సాధ్య మగుటను దిటవుగాం దెలిసి
నిస్సార స్వాంతము ల్నిఖిలేశ! మేము
పొందియుండుట గాక బోలుపుగా నిన్న
సుందర రూపుండా సుగుణాలవాల!
వసుధలో నెన్నగా వరదాయకుండ
నిసువున కైనను నీడు గామయ్య
కడంగితి మింకను కడంకను మేము
వడివడి నిను బాడి వరములు బొంద
పొందని త్రోయుడు పాప వినాశ!
పాండిత్య మెరుగని పామరుల మై
నీ కీర్తి నొక కొంత నయమొప్పం బాడ
ప్రకట మూర్తిరో! పూని యున్నాము
తాప నివారక! తాపసప్రియుడ!
ఏపు మీరంగ నీవు యెలమి మీరంగను
భువనంబు బుట్టించి బహు చిత్రగతిని
జీవన వల్లభ! జేసితి వందు
చిత్ర చిత్రములగు జీవరాసులను
పిత్రుండ! గడునొప్పు ప్రేమతో నీవు
వాసి బుట్టించుచు వాని పెంచుచును
వాని గిట్టించుచు వరలు చున్నావు
నింగిని నేలను నంతట నిండి
పొంగి రంగారుచు బొవలు చున్నావు
నీ మహా తేజంబు నీ మహా శక్తి
నీ మహిం దెలియంగ నిముడును శశి యు
ఘనమైన సాక్షులై గగనంబునందు
కనుపట్టు చున్నారు కరుణాలవాల!
సత్యంబు దప్పక సర్వేశ! మేము
నిత్యంబు నడువంగ నేర్పుము నయ్య
అనయంబు వినయంబు నో మాత మేము
కనికరంబున మమ్ము గాచుచు నుండి
మాకు బుద్ధుల జెప్పు మా పెద్దలకును
మాకు విద్దెలం జెప్పు మా యొజ్జలకును
అత్యంత లీలల నవనిపై మేము
నిత్యంబు జూపంగా నేర్పుము నయ్య
అన్యాయ మనుదాని నంటక యుండ
ధన్యతం బరగంగ ధర నేర్పవయ్య
దుర్జనులం గూడ దోస మంచెంగి
సజ్జన గోష్ఠిని చక్కంగా నెరపి
భూతదయను గల్గి భువిం బొవలంగ
చేతల మంచివి జేయుచు నుండి
మెలగంగ నేర్పుచు మనుమండం జేసి
యిలనుండ నియ్యవే యీశ్వరా మమ్ము.

చే. సూరన్న.

సత్యమేవజయతే

ధర్మసాధని

శనివారము, జనవరి, ౨౮, ౧౯౨౨.

## డాక్టర్ గౌరుగారి శాసనము.

—:o:—

జాతి మత కులభేదముల సరకు సేయక తమ యంతరాత్మయొక్క ప్రబోధనానుసారము వివాహము చేసికొన దలచిన స్త్రీపురుషుల స్వాతంత్ర్యము మన్నించి వారు గావించుకొను వివాహముల న్యాయ సమ్మతములు చేయుటకు డాక్టర్ గౌరుగారు తెచ్చిన తీర్మానము ఢిల్లీ శాసన సభలో తుదకు త్రోసివేయబడెను. ౨౫ మంది సభ్యులు అనుకూలముగ వోట్లనిచ్చినను అధిక సంఖ్యాకులు ప్రతికూలురుగ నుండిరి. సర్ శివస్వామయ్యరు, టి. వి శేషగిరి అయ్యరు మున్నగు పెద్దలు తీర్మానమున కనుకూల పక్షము వహించుటచే, అనుకూలుర సంఖ్య ౨౫ వరకు నుండుటచే, తీర్మానమందలి యుద్దేశము చాల ప్రాముఖ్యత జెందెననుట మాత్రము స్పష్టము. అందునకు సంతోషించుచున్నాము.

కాని పలుపు రంకెను అత్యంతావశ్యకమయిన యీ శాసనము పట్ల వ్యతిరేకముగ నుండుట స్వాతంత్ర్యాభిలాషు లెల్లరకు విచారము కలిగింపక మానదు. రాజకీయ స్వాతంత్ర్యము కొరకు పరితపించు విద్యార్థులె సాంఘిక విషయములలో స్వాతంత్ర్యమునకు విరోధులుగ నుండుట యొక గొప్ప వింత. ఈ విద్యార్థులు స్వాతంత్ర్య ప్రియులా, స్వార్థపరులా యని సందేహింప వలసి వచ్చుచున్నది. ఒక పక్కన స్వాతంత్ర్యము కోరుచు, ఇంకొక ప్రక్కన స్వాతంత్ర్యము నిరసించుట నిజముగ చోద్యమె. మన విద్యార్థుల కొన్ని నూతన భావములు గ్రహించినను, వానిని పూర్తిగ హృద్గతము గావించుకొన జాలకున్నారు. మన కొసంగబడు విద్య బుర్రనిండ అవియివి—నానా రకములయిన సంగతులను—చేర్చును; కాని హృదయమును ఏ మాత్రము ప్రబోధించుట లేదు. హృదయము సహజముగ సత్యము నుండి అసత్యమును వేరు పరచును. కేవల సత్యమునె జీవనమున ప్రసరింపజేయును. రక్తమును శుద్ధిపరచుట, పరిశుద్ధ రక్తమును దేహమునం దంతటను వ్యాపింపజేయుట గుండెయొక్క పని యని శరీర శాస్త్రజ్ఞులు చెప్పుదురు. ఈ స్థూలేంద్రియము ఏ సూక్ష్మతత్వమునకు స్థానమని తలంపబడునో ఆ హృదయము సహితము అసత్యము నెల్ల త్రోసివేయుచు సత్యమునె యాధ్యాత్మిక జీవనమున ప్రవహింపజేయును. హృదయమును తాకని విద్య మూలమున మానవులలో నెట్టి విచిత్రములైన, ఎట్టి యసంగతములైన వర్తనములు పొడసూపుటకును సందేహము లేదు. స్వాతంత్ర్య భావము మన విద్యార్థుల హృదయమున బాగుగ జొచ్చిన యెడల, అది యిట్లు వెర్రితలల వేయుటకు అవకాశము లేక పోయెడిది. ఇటువంటి తీర్మానమె వెనుక బాసుగారు తెచ్చియుండిరి. వారి తరువాత పటేలుగారు అంతకంటె సంకుచిత మయినది మరియొకటి తెచ్చిరి. నేడు గౌరుగారి తీర్మానమునకు పట్టిన గతియె పూర్వము వానికిని పట్టియుండెను.

దొరతనమువారు చేయు రాద్ధాంతము కూడ మాకు బోధపడుట లేదు. దొరతనము వారి పక్షము శాసన సభలందు అధికముగా నుండును. వారేది తలంచుకొనిన, అది జనుల యభిప్రాయ మెట్లున్నను, శాసన రూపము దాల్చగలదు. దొరతనమువారు ఈ విషయమున తోడ్పాటు నియ్యకుండుట మా కర్థమగుట లేదు. మత సాంఘిక విషయములలో తమంతట జోక్యము కలిగించుకొని తామె శాసనములు చేయమని వారు వెనుక వాగ్దానము చేసిరి. ఆ వాగ్దానమునకు కట్టుపడి సాంఘిక శాసనముల యెడల తాటస్థ్యము వహించుచున్నారట. మత సాంఘిక విషయములలోనె గాక సర్వ విషయములందును దొరతనమునకు నిరంకుశత్వము తగదనుట యెల్లరంగీకరించు సంశమె. దేశస్థులలో కొందరు తమకు ఒక సాంఘిక శాసనము కావలెయునని గోరునప్పుడు వారి కొరకు ఆ శాసనము చేయుటలో ఏ నిర్బంధము గాని లేనిపోని జోక్యము గాని గాన్పింపదు. అక్కరలేని వారికి అది వర్తింపదు. కావలెసిన వారికి మాత్రము పయోగపడును. ఈ దృష్టితోనె వెనుక

వితంతూద్వాహ శాసనమును దొరతనమువారు చేసి యుండిరి. ఇప్పుడును అటులనే యీ వివాహ శాసనమును అంగీకరింప వచ్చును. తాము సాంఘిక విషయములలో శాసనము స్వయముగను చేయరు, కొందరడిగినను వారి కొరకు చేయరు. ఇక సాంఘిక శాసనములు నిర్మాణ మగుటకు దేశస్థులలో బహు సంఖ్యాకు లేకముఖ ప్రయత్నములు సలుపవలసి యుండును. జనుల కట్టి యావశ్యత్యము వచ్చువప్పటికి దొరతనమువారి ప్రమేయము ఏ విషయమునను ఆటె యుండదు. ఈ లోపుననె జనులా స్థితికి వచ్చునట్లు చేయుటకు కొంత చేయూత వారొసంగ వలయును. అది యిచ్చుటలోనె వారు వెనుకాడు చున్నారని చెప్పుదున్నారము.

వివాహ స్వాతంత్ర్యము గోరువారు శాసనములకై యింతగ గోలపెట్టుట మాని సరిగా గాప్పింపుట లేదు. శాసనము ఏర్పడిన తాము అభిలషించు సంస్కరణము కానేరదు. తమ యభిప్రాయములను బహిరంగముగ జెప్పుచు సంస్కరణములను ఏ భయమును లేక తమ జీవితములలో సాధించుచు వచ్చిన, వానికి సంబంధించిన శాసనములు వాని యంతటవియె తరువాత నేర్పడి తీరును. అవసరమును బట్టియె శాసనములు నిర్మాణ మగును. అంతర్జాతి వివాహము లిది వరకె కొన్ని జరిగియున్నవి. ఇంకను జరుగనున్నవి. వానిని న్యాయ సమ్మతములు చేయుటకు దొరతనమువారు పూనుకొన కున్నను, అట్టి వివాహము లింకను విరివిగా జరపించి ఆ యాచారమును పూర్తిగ దేశములో స్థాపించుటకు సంస్కర్తలు పాటుపడ వలెను. ఆ యాచారమె శాస్త్ర సమ్మతము కాగలదు. ఏ సంస్కరణము దెచ్చుటకైన కొంత నష్టపడుట, కొంత త్యాగము చేయుట యావశ్యకము.

---

## దక్షిణ హైద్రాబాదు.

—:o:—

శ్రీ జీవరక్షాజ్ఞాన ప్రచారక మండలి ౬ వ వార్షికోత్సవము ఆగామి ౧౯౨౩ సం॥ ఫిబ్రవరి నెల ౨, 3 తేదులలో రసిడెన్సి బజారు, „ ప్రేమ థియేటరులో ” జరుపబడును.

దయచేసి అహింసా ధర్మ ప్రచారకాభిమానులు తప్పక విజయము చేసి సభను జయప్రదముగా జరుపుటకు బ్రార్థితులు.

లాల్జి మేఘజి,

గౌ॥ కార్యదర్శి.

---

## నమస్కారము.

—o:+o+:o—

శ్రీ రామమోహనరాయ! సత్య దయాది సద్గుణనికాయ! నిరంతర భగవదాజ్ఞానిధేయ! ప్రాచ్యప్రతీచీన దేశాఖిలజనగేయ! అజరామరాఖండ కీర్తికాయ! ధన్యుడవు. ధన్యుడవు. ముమ్మాటికి ధన్యుడవు. భరతపుత్రరత్నంబవైన నిన్నెట్లు మఱవగలము?

నీ యీశ్వర భక్తిలో—నీ దీనజనానురక్తిలో—నీ మానవ సేవాశక్తిలో—నీ సత్కార్య నిర్వహణ శక్తిలో—ఒక్క దశాంశమేనియు లేని ఉదరపోషణ పరాయణులు, కేవల వాగాడంబర ప్రధానులు, అహంకారావతారులు, రంభాన్వేషణ లాలసులు, దురభిమాన మూఢులు మాత్రము భవత్పవిత్ర చరిత్ర ప్రాశస్త్యము నెఱుగజాలక పోవచ్చురు గాని, సరసుడైన—వివేకియైన—దేశాభిమానియైన—యే భారతీయుని హృదయసింహాసనమును నీవధిష్ఠించి యుండలేదు?

సర్వకాలముల వారును, సర్వదేశముల వారును, సర్వమతముల వారును మెచ్చి గ్రహింపదగిన గుణవిశేషము గల్గి, ప్రజ్ఞాధిక్యము గాంచి, క్రియాశౌర్యము జూపి—నీ దేశము కొఱకై పరదేశములో బ్రాణము లర్పించినవాడవే నీవు! సామాన్యుడవా? నిన్ను కృతజ్ఞతా పూర్వకముగ, భక్తి పూర్వకముగ, వందన పూర్వకముగ సంస్మరింపని భారతీయుని జన్మమొక జన్మమా?

బహిష్కారాయుధమా, ప్రయోగింపబడినది. మిత్రులా, శత్రులైరి. బంధువులా, బాధకులైరి. కాని, నీవు చింతింపలేదు—భయపడలేదు—వెనుదీయలేదు. శౌర్యధైర్యస్థైర్యాయుధ సంయుక్తుడవై, ఈశ్వర కరుణా సంజనితాసాధారణ బల సంపన్నుడవై, దురాచార నిర్మూలన దీక్షాదక్షుడవై, హైందవకోటికి మహోపకార మొనర్చి కృతకృత్యుడవైన—సార్థక నాముడవైన నీ ఋణమెట్లు తీర్చుకొనగలమయ్యా?

సహగమనాచారము రూపుమాపితి వని—ఏకేశ్వరోపాసనా పద్ధతి తేటపఱిచితి వని—స్త్రీ విద్యావశ్యకతను విశదీకరించితి వని—అది యిది యననేల?—అనేకాంశములందు మార్గదర్శకుడవై, ఆధునిక హైందవదేశ పితామహుండవను పేరు గాంచితి వని—నిన్ను బహుప్రకారముల బ్రశంసింపవచ్చును. కాని, అంతమాత్రముచేత బ్రయోజన మేమి? నీయెడ కృతజ్ఞత జూపవలసిన విధానమది కాదు. కాదు. కాదు.

పరోపకారార్థ మిదం శరీరమ్మను భవజ్జీవిత సారము మనసార గ్రోలి—మా ప్రవర్తనముల సవరించుకొని—నిష్కల్మష హృదయములతో, నిశ్చలనిష్ఠతో, మానవసేవ యొనరింపబూనుటయే నిజమైన, యుక్తమైన ప్రశంసనీయమైన కానుక నీకు. మేము నీ పాద పద్మముల సన్నిధి నట్టి దివ్యోపాయనము సమర్పించు భాగ్యమును మాకు సర్వరక్షకుడు ప్రసాదించుగాక!

నమస్తే నమస్తే నమః.

జనమంచి సీతారామస్వామి.

# బ్రాహ్మసమాజము.

—:o:—

## శ్రీ వీరేశలింగముగారి స్మరణ మందిరము.

ఈ నెల ౮ వ తేది ఆదివారము నాడు ఉదయం ౯-30 గంటలకు బెంగుళూరు కంటోన్మెంటు బ్రాహ్మసమాజావరణమునందు. శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు గారి స్మరణార్థము, బ్రాహ్మసమాజము వారిచే నిర్మింపబడనున్న భవనమునకు పునాది మైసూరు సంస్థానపు దివానుగారైన సర్. యం. కాంతరాజ్ అరసు, K. C. S I; C. S. I గారిచే వేయబడినది. సుందరముగ తోరణములతోడను పతాకములతోడను నలంకరింపబడియున్న పందిరిలో నాహూతులైన పలువురు పురుషులును, స్త్రీలును, సమావేశులయి యుండ, వాద్య గాండ్రు నాగస్వరముతో సంగీతములు సలుప బాలభటులు సమారోహముతో వందనములు సలుప దివాన్ కాంతరాజ్ మండపమును సరియైన కాలమున ప్రవేశించి యున్నతాసనమును నధిష్ఠించిరి. శ్రీయుత యం. మహాదేవ మొదలియార్ గారి పుత్రికలు బ్రాహ్మగీతమును బాడిన తరువాత శ్రీయుత ఇప్పగుంట సుబ్బుకృష్ణయ్యగారు యుపనిషద్వాక్యములను పఠించి ఈశ్వర ప్రార్థనము గావించిరి. శ్రీమతి లలితాబాయి, సుబ్బారావుగారు దివాన్ గారికి సన్మానపత్రమును చదివి బ్రాహ్మసమాజముల కృతజ్ఞతను దివాన్ గారికి తెల్పుచు నేవిధముగా బ్రాహ్మసమాజము బెంగుళూరునందు సుదార యధ్యాత్మిక ధర్మమును ప్రచారము చేయుటకును మత సాంఘిక సంస్కరణముల నొనరించుటకును పాటుబడుచుండుటను దెల్పుచు నారా దినమున తాము పంతులు గారి స్మరణార్థము నిర్మింపబోవు మందిరమునకు పునాది వేయుటకు సమ్మతించుట, వారికి సకల దేశక్షేమంకరముల గు నుద్యమములతో సానుభూతిగల దనుటను సూచించుచున్నదనియు, గావున బ్రాహ్మసమాజములు యెప్పుడును కృతజ్ఞులై యుందురనియు తెల్పి మందిరమునకు పునాది వేయుమని ప్రార్థించిరి.

అంతట దివానుగారు లేచి బ్రాహ్మసమాజములు తమ్ము యీపవిత్రమైన కార్యమును నెరవేర్చుటకు పిలుచుటచే తమకు బ్రాహ్మసమాజ నాయకులగు రామమోహనరాయి, దేవేంద్రనాథఠాగూరు, కేశవ చంద్రసేన నాయకుల యెడ గల గౌరవమును సూచించుట కవకాశము గలిగెననియు, దక్షిణ హిందూ దేశమున జాతిభేదమును నిర్మూలనము చేసి మానవ సౌభ్రాతృత్వమునకై పాటుబడిన వీరేశలింగము పంతులుగారు విఖ్యాతకీర్తులనియు నిర్మింపబడనున్న మందిరములో జరుగగల సకల కార్యములును, సంఘములో ఐకమత్యమును, ప్రేమను వర్ధిల్లజేయుటకును తోడ్పడగలవనియును నమ్ముచు భవనమునకు పునాదిని వేసిరి. అటు తరువాత వారు పుష్పమాలాలంకృతులైరి. మైసూరు మహారాజు గారికిని, దివాన్ గారికిని, రాజ చక్రవర్తి గారికిని జయధ్వానములు జయలు వెడలెను. శ్రీ మహాదేవ మొదలియారుగారు దివాన్ గారికి వందనములను సల్పుచు, యీమందిరము మైసూరురాష్ట్రమున కంతకును మత సాంఘిక యుద్యమములకు కేంద్రస్థానము కాగలదని చెప్పిరి.

ఇ. సుబ్బుకృష్ణయ్య.

———

## బెజవాడ యువతీజన ప్రార్థన సమాజము.

ఈ సమాజము యొక్క చతుర్థ వార్షికోత్సవము ఈ నెల ౪ వ తారీఖు మొదలు ౭ వ తారీఖు వరకు హిందూ బాలికా పాఠశాలా భవనమునందు యీదిగువ కనుపర్చిన కార్యక్రమము చొప్పున జరుపబడినది.

౪-౧-౨౨ బుధవారము. మధ్యాహ్నం ౧౨ గంటలు మొదలు 3 గం॥ వరకు ౨౫౦ మంది బీదలకన్నదానము. 3 గం॥ మొదలు ౫ గం॥ వరకు బ్రాహ్మమత ప్రచారకులగు శ్రీయుత పాలపర్తి నరసింహంగారి ధర్మోపన్యాసము.

౫-౧-౨౨ గురువారము. అధ్యక్షురాలగు శ్రీమతి జ్ఞానమాంబ గారి ప్రారంభోపన్యాసము. వివిధ విషయముల గూర్చి సమాజ మెంబర్ల యుపన్యాసములు. అధ్యక్షురాలి అంత్యోపన్యాసము.

౬-౧-౨౨ శుక్రవారము. ౫ సం॥ మొదలు ౧౧ సం॥ వయస్సు గల బాలికలచే సత్యవాక్పరిపాలనా ధురీణుండగు హరిశ్చంద్రచక్రవర్తి నాటక ప్రదర్శనము.

౭-౧-౨౨ శనివారము. బ్రహ్మశ్రీ మహాంకాళి రామబ్రహ్మదాసు గారిచే శ్రీకృష్ణ భగవానుని ప్రియభక్తుండగు కుచేలుని చరిత్రము హరికథారూపమున నుడువంబడుట.

ఈ నాల్గు దినములున్ను ఉత్సవము జరిగిన పిమ్మట ౫ వ దినం సాయంకాలము సమాజ సభ్యులకున్ను సమాజము యొక్క మేలుకోరు తదితరులకున్ను తేనీరున్ను అల్పాహారము లొసంగబడెను. ఉత్సవము జయప్రదముగా జరిపిన దయామయుండగు పరబ్రహ్మమునకు వేవేల వందనములు.

మా. ఆండాళ్లతాయారమ్మ,
కార్యదర్శి.

———

## గుంటూరు.

జనవరి ౮ వ తేది అదివారము నాడు పెద్దాడ రామస్వామిగారు ఎమ్. ఏ. బ్రహ్మానంద కేశవ చంద్రుని గూర్చి ప్రసంగము గావించిరి.

జనవరి ౧౨ వ తేదిన రామస్వామిగారు ఉపాసన సలిపి పాలపర్తి నరసింహముగారి అమ్మాయికి 'సౌదామిని' అని నామకరణము చేసిరి.

———

## ధర్మసాధని.

ప్రకటన పద్ధతి.


| | 1 సం॥ | ½ సం॥ | ¼ సం॥ |
|---|---|---|---|
| 1 కాలము. | రు. 60 | రు. 40 | రు. 24 |
| ½ „ | „ 40 | „ 24 | „ 16 |
| ¼ „ | „ 24 | „ 16 | „ 12 |

ప్రకటన ద్రవ్యము ముందుగానె చెల్లింపవలెను.



## అద్భుత భవిష్యత్ ఫలదర్శిని అను

ఆశ్చర్యకరమైన పుస్తకము:—ఇట్టిది నుండెన్నడును ప్రకటన చేయబడలేదు. ఈపుస్తకము ప్రతి మనుజునకును ప్రతి దినమును మిక్కిలి యుపయోగకరము. తరతరములనుండి వచ్చుచున్న జ్యోతిష్కుల యొక్కయు, యోగీశ్వరుల యొక్కయు అనుభవ జ్ఞానముతో నిండియున్నది. ఈపుస్తకము చూచుకొనుటకు జాతకము గాని పుట్టిన తేది నక్షత్రము మొదలగునవి ఏమియు అవసరము లేదు. ఈపుస్తకము ప్రతివానికిని తెలిసేలాగున సులభమైన తెలుగులో వ్రాయబడినది. ఇది మిక్కిలి గొప్ప సర్టిఫికేటులను పొందినది. దీని వెల రు 1—0—0. మైసూరు దేశములో చేరిన తమకూరు జిల్లా డిస్ట్రిక్టు మేజిస్ట్రేటు గారగు ఏ. ఎస్. సిక్కీ గారు యిట్లు వ్రాయుచున్నారు. „ముందుగతి ఏమగునో తెలుసుకోన గోరువారందరికి యీభవిష్యత్ ఫలదర్శిని చాలా యుపయోగకరము'' పుస్తకములు కోరువారు యీ దిగువ చిరునామాకు వ్రాయవలయును—తాతా జ్యోతిష విద్యాలయము, చోడవరం, విశాఖపట్నం జిల్లా.




## P. SUBBAROY.

**Ayurvedic Pharmacy,**

*Sri Venkatesa Perumal koil Sannithy,*

TANJORE.

## పి. సుబ్బరాయి.

ఆయుర్వేద ఔషధశాల,

శ్రీ వెంకటేశ పెరుమాళ్ళ సన్నిధి, తంజావూరు.

11. జ్వర సంహారి:—బహుకాలముగా తీరని జ్వరములు, చలిజ్వరం, వంతుజ్వరం, వాతజ్వరం, పిత్త జ్వరం, కఫజ్వరం, అస్థి జ్వరం, రొమ్మునొప్పి, తలనొప్పి, పక్కనొప్పులు, మోకాళ్లు నొప్పులు, వొళ్లు తెలుపుపారియుండుట, మైకము, దాహము, రెండు దినములను నాలుగు దినములకు వచ్చెడు వంతుజ్వరం మొదలగు సకల జ్వరములను బొత్తిగా మాన్పును. డబ్బి 1 కి వెల రూ 1, వి. పి. ఖర్చు అణాలు 8 ప్రత్యేకము.

12. రోమసంహారి:—ఈచూర్ణమును వెంట్రుకలు మొలచియుండెడు తావులలో చరమినయెడల అతిశీఘ్రములో వెంట్రుకలు తొలగిపోవును. మంటలు మొదలగు బాధలులేదు. సీసా 1 కి వెల అ 4. 1 మొ 6 సీసాలవరకు వి. పి. ఖర్చు అ 8 ప్ర.

13 సుగంధ పండ్లపొడి:—మంచి జీర్ణశక్తి యిచ్చును. పండ్లనొప్పి యేకాలమందు రాదు. పండ్లు యెప్పుడున్ను పడదు. సీసా 1 కి అణాలు 3. 1 టి మొదలు 5 సీసాలవరకు వి. పి. ఖర్చు అణాలు 8 ప్రత్యేకము.

14. స్ఖలితరక్షణి:—బలహీనత, వృద్ధము. మొదలగు కారణములవల్లను, నిద్రలోను, స్వప్నములోను నగు స్ఖలనము నిలిపి దేహసౌఖ్యమును యిచ్చును. బుడ్డి 1 కి వెల అణాలు 8, 1 ము 6 బుడ్లవరకు వి. పి. ఖర్చు అణాలు 8 ప్రత్యేకము.

బొల్లికి మందు.

పైన పూయవలసినది. ఒక వారము వాడిన తప్పక గుణమిచ్చును. మంటయుండదు. మెల్లగా పనిచేయును. అన్ని తత్వములకు సరిపడును. ఒక సీసా ఖరీదు రు 2—0—0. 1 మొదలు 3 సీసాలవరకు వి. పి. చార్జి 8 అణాలు అధికము. మావద్ద కోరను ఆయుర్వేద ఔషధముల యొక్క కేటలాగు కోరువారికి ఉచితముగా పంపబడును.

# గాంధి మహాత్ముని ప్రతిమగల

# అందమైన 1922 క్యాలండరు

క్యాలండరు 1 కి వి. పి. ఖర్చులు సహా 0=6=0

మొత్తముగా కొనువారలకు ధర తగ్గించి యివ్వబడును.

| లోమహర తైలము | పండ్లపొడి | మోహినీ తైలము |
|---|---|---|
| డబ్బి 1 కి, 0=6=0 | డబ్బి 1 కి, 0=2=0 | సీసా 1 కి, 0=12=0 |

## అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యామృతము.

దగ్గు, శైత్యము, పడిశము, రొమ్ము పడిశము, తలనొప్పి, వాయువు నొప్పులు, పోట్లు,

బెణుకులు, బిళలు, మొదలగు నొప్పులకు దివ్యామృతము.

చక్కని డబ్బితో సహా వెల రూ. 0-10-0. డజను 1 కి రూ. 6-0-0 పోష్టు ఖర్చులు వేఱు.

అమృతాంజనము డిపో,

౧౦౯, ఫేరిరోడ్డు, ఫోర్టు, బొంబాయి, తంబుశెట్టివీధి, మదాసు.

## వైద్యరత్న పండిత డి. గోపాలాచార్యులుగారి

అశోకవటి:—స్త్రీల దురవస్థలను తొలగించుటకు అమూల్యమయిన యౌషధము. ఋతు సంబంధమైన ముట్టుకట్టు మొదలగు నొప్పులను, రజోగర్భాశయములు అనేక కారణములచే జెడుటవలన నేర్పడిన వ్యాధుల నిది మొదలంటు రూపుమాపును. వ్యాధి నివారణమైన పిదప గర్భాశయమునకు మంచి బలము నిచ్చి గర్భోత్పత్తి యు సుఖప్రసవము ను దీని సేవవలన నేర్పడుచున్నది. వెల బుడ్డి 1 కి రు 0—14 - 0.

స్వర్ణవంగం:—శుక్ల నష్టములను, స్వప్నస్ఖలనములను, బోగొట్టుటలో సంజీవి వంటిది. మఱియు చిరకాలపు సెగరోగములను ధ్వంసము చేయును. 7 రోజుల మందు రు 4—0—0

రక్తశోధక:—సవామేహములచేతను, రసదోషములచేతను, యింక ననేక కారణముల చేతను చెడిపోయిన రక్తమును శుభ్రపరచును. కురుపులు, చిడ, తామర, మేహపొడలు, మొదలగు చర్మదోషములను మేహవాత నొప్పులను నిర్మూలము జేయును. నోటిపూతలను, అపుడపుడు వచ్చు కండ్ల కలకలను బోగొట్టును.

వెల బుడ్డి 1-కి రు 3—0—0. ప్యాకింగు పోస్టేజి ప్రత్యేకము. క్యాటలాగు ఉచితము.

తంతి విలాసము. పండిత్ మదరాసు. ఆయుర్వేదాశ్రమం, 41, ఆచార్యప్ప వీధి, జి. టి. మదరాసు.


**Reg. No. M. 1094.**
**The Dharma Sadhani, Cocanada.**

Printed & Published at the Dharma Sadhani Press Cocanada, by the Editor, K. Hanumanta Rao.

**To M. R. Ry.** **V. P.** *Rs.* *As.*

...nti Gagganna garu B. A., L. T.,